



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 19-07-2023 సంపుటి : 04 సంచిక : 278 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఈ నెల 17 నుండి వచ్చే నెల 15 వ తేదీ వరకు శ్రీ సూర్యానారాయణ స్వామి కి విశేష అభిషేకములు.

కర్నూలు జూలై 18 విభారె న్యూస్.కర్కాటక సంక్రమణం దక్షిణాయనం ప్రారంభం 17-07-2023 సోమవారం అమావాస్య మహోత్కృష్టమైనటువంటి ఈ పర్వదినమును పురస్కరించుకొని శ్రీ సూర్యనారాయణ స్వామి వారి మూల విరాట్ కు పురుష సూక్త విధాన పూర్వకముగా అరుణ పారాయణము చేత సుగంధ ద్రవ్య జలాభిషేకము నిర్వహించడం జరుగుతుంది.(భక్తాదులు కర్కాటక సంక్రమణం నుండి నెలరోజులపాటు జరిగేటటువంటి అభిషేకమునందు గోత్రనామాలు నమోదు చేసుకోగలరు) 17-07-2023, 15-08-2023 (ఒక నెల) మాస అభిషేక సంకల్ప రుసుము -300వివరములకు సంప్రదించగలరు - జి.వినయ్ కుమార్ శర్మ (కృష్ణ యజుర్వేద పండితులు) 8668087703దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## సమస్యాత్మక ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్.

-నాటుసారా పై విస్తృతంగా దాడులు.

-అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో సోదాలు.



కర్నూలు జులై 18 విభారె న్యూస్.జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సబ్ డివిజన్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు బృందాలుగా ఏర్పడి మంగళవారం తెల్లవారుజామున డిఎస్పీ విజయశేఖర్ సమక్షంలో తాలుకా సిఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో పసుపుల గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.పసుపుల గ్రామ ప్రజలతో పట్టణ డిఎస్పీ మాట్లాడారు.నాటు సారా తయారీ దారుల పై నిరంతర నిఘా ఉంచుతామన్నారు.ఈ దాడులు మరింత ముమ్మరం చేస్తామన్నారు. నాటుసారా తయారీ, విక్రయం దారులు నాటు సారా జోలికి పోకూడదని, ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడులలో 1200 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు.సరైన ధృవ పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలు,50 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో తాలుకా సిఐ శ్రీరామ్,ఎస్సైలు బాల నరసింహా, రామకృష్ణ,50 మంది పోలీసు,స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో జనసేన, భాజపా, తెదేపా కలిసి పోటీ చేసే అవకాశం: పవన్

దిల్లీ: వచ్చే ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కలిసి పోటీ చేసే అవకాశం ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు దిల్లీ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు.జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలను బట్టి సీఎం ఎవరనేది నిర్ణయిస్తామమని స్పష్టం చేశారు. తమకు అండగా నిలిచేవారు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.



# అవన్నీ కుటుంబ సంక్షేమ పార్టీలు



### వారికి కుటుంబ రాజకీయాలే ముఖ్యం
### అవినీతిలో బెయిల్పై ఉంటే అదనపు అర్హత
### ఇలాంటి వారంతా దేశం గురించి ఆలోచిస్తారా?
### విపక్షాల బెంగళూరు భేటీపై ప్రధాని మోడీ ఘాటు విమర్శలు
### అండమాన్ నికోబార్‌లో ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ ప్రారంభోత్సవం




న్యూఢిల్లీ,జూలై18:కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు కుటుంబాల కోసమే పని చేస్తాయని ప్రధాన మంత్రి మోదీ ఆరోపణలు చేశారరు. వారికి కుటుంబ రాజకీయాలు తప్ప దేశహితం పట్టదని ఘాటుగా విమర్శి ంచారు. బెంగళూరులో విపక్షాలు సమావేశంపై ప్రధానమంత్రి మోదీ విమర్శలు చేశారు. అండమాన్ నికోబార్‌లో ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన మోదీ యూపీఏ పాలన, విపక్షాల భేటీలను ఎద్దేవా చేశారు. విపక్షాలు సొంత లాభం కోసమే పని చేస్తున్నాయని ఆరోపించారు. 9 ఏళ్లల్లో తాము ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకొ చ్చారు. అండమాన్‌నికోబార్ దీవుల్లో ఏర్పాటు చేసిన కొత్త టెర్మినల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇలా దేశంలోని ఏ మూలకు వెళ్లినా తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. గత యూపీఏ పాలనలో అభివద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శిం చారు మోదీ. కొన్ని పార్టీలు కుటుం బాల కోసమే పని చేస్తుంటాయని వారిని కాపాడుకోవడమే వారి ప్రధాన లక్ష్యం అన్నారు. బెంగళూరు, పాట్నాలో విపక్షాల సమావేశాలను నేరుగా ప్రస్తావించకుండానే వారిపై ఆరోపణలు చేశారు. అభివృద్ధి కాకుండా కుటుంబాలను కాపాడుకో వడానికే కొన్ని పార్టీ పని చేస్తుంటా యని వారి తాపత్రయం కూడా అదేనని అన్నారు మోదీ. తాము మాత్రం దేశం కోసం ఆలోచిస్తూ ప్రజల అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ప్రతిపక్షాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం తీవ్రంగా విరుచుకుపడ్డారు. బెంగళూరులో సమావేశమైన పార్టీలకు ఒకే ఒక మంత్రం ఉందని, అది.. కుటుంబం యొక్క, కుటుం బం ద్వారా, కుటుంబం కోసం అని వివరించారు. అందుకే ప్రజలు 2024లో మళ్లీ ఎన్డీయేను అధికారంలోకి తేవాలని నిర్ణయిం చుకు న్నారన్నారు. ఎన్డీయేకు వ్యతిరేకంగా బెంగళూరులో జరుగుతున్న సమావేశంలో 26 పార్టీలు పాల్గొంటుండగా, న్యూఢిల్లీలో జరిగే ఎన్డీయే పక్షాల సమావేశానికి 38 పార్టీలు హాజ రుకాబోతున్నాయని తెలుస్తోంది. అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని పోర్టుబ్లెయిర్‌లో వీర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్ర యం వద్ద నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని మోదీ మంగళవారం వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత దేశ దుఃఖానికి బాధ్యులైనవారు ఇప్పుడు తమ దుకాణాలను తెరిచారని చెప్పారు. ఈ దుకాణాల్లో కులతత్త్వ విషం, విపరీతమైన అవినీతి గ్యారంటీగా దొరుకుతాయన్నారు. ఇప్పుడు ఈ పార్టీలు బెంగళూరులో ఒకే వేదికపైకి వచ్చాయన్నారు. ఈ ప్రతిపక్షాలు ఓ పాట పాడుతున్నాయని, అయితే వాస్తవం వేరొకటి ఉందని చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, ఇది కట్టర్ అవినీతి సమ్మేళనమని ప్రజలు అంటున్నారు. ఈ సమావేశానికిగల మరొక ప్రత్యేకత ఏమిటంటే, కోట్లాది రూపాయల అవినీతి కేసులో బెయిలు మీద బయట ఉన్నవారిని ఎంతో గౌరవంతో చూస్తున్నారు. మొత్తం కుటుంబ సభ్యులంతా బెయిలు మీద ఉంటే, మరింత ఎక్కువగా గౌరవిస్తున్నారు. ఓ జన సముదాయాన్ని అవమానించినందుకు కోర్టు శిక్షిస్తే, అలా శిక్ష పొందినవారిని గౌరవిస్తున్నారని మోదీ చెప్పారు.

## తాడేపల్లికి రామచంద్రపురం పంచాయితీ.. జగన్‌తో పిల్లి సుభాష్ భేటీ

అమరావతి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ వైకాపా పంచాయితీ తాడేపల్లికి చేరింది. సీఎం జగన్‌తో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ భేటీ అయ్యారు.మంత్రి వేణుగోపాలకృష్ణపై సీఎంకు ఆయన ఫిర్యాదు చేశారు. మంత్రి, ఆయన వర్గీయుల వ్యవహారశైలిని బోస్ వివరించారు. తన అనుచరుడు శివాజీపై మంత్రి అనుచరుడి దాడిపై జగన్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. సుమారు అరగంట పాటు వీరిద్దరి భేటీ కొనసాగింది.రామచంద్రపురం నియోజకవర్గ వైకాపాలో వర్గ విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ వర్గీయులు ఆదివారం ద్రాక్షారామలో సమావేశమై బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణపై అసమ్మతి గళం వినిపించారు. బోస్ తనయుడు సూర్యప్రకాష్‌కు కాకుండా వేణుకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆయనను ఓడించి తీరతామని హెచ్చరించారు. మరోవైపు సోమవారం మంత్రి సమక్షంలోనే ఆయన అనుచరుడు ఉదయ్.. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శివాజీపై దాడికి పాల్పడ్డాడు.రామచంద్రపురం పట్టణ పరిధిలోని ముచ్చుమిల్లి సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం జరుగుతుండగా వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ కోలమూరి శివాజీని మంత్రి వేణు ప్రధాన అనుచరుడు జుత్తుక ఉదయ్‌కాంత్ నిలదీశాడు. నీకు వైస్ ఛైర్‌పర్సన్ పదవి ఇచ్చిన మంత్రి వేణుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తావా.. అని దూషిస్తూ కాలర్ పట్టుకుని చేయిచేసుకున్నాడు. మంత్రి వారించే ప్రయత్నం చేసినా ఆగలేదు. ఈ ఘటనతో మనస్తాపానికి గురైన శివాజీ కాసేపటి తర్వాత చీమల మందు నీటిలో కలిపి తాగి ఆత్మహత్యకు యత్నించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీఎం జగన్‌ను పిల్లి సుభాష్ కలిసి మంత్రి వేణుపై ఫిర్యాదు చేశారు.

## ఇది హత్య కేసు.. బెయిల్ కోసం వేచి చూడాల్సిందే: సుప్రీంకోర్టు



దిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని, ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది.గంగిరెడ్డి పిటిషన్‌నూ అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌కు జత చేస్తూ.. సెప్టెంబర్ రెండో వారంలో విచారణ చేపడతామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై కౌంటర్ దాఖలుతోపాటు వివేకా హత్య కేసు వివరాలు, డైరీ సీల్డ్ కవర్‌లో అందించాలని సీబీఐని ఆదేశించింది. జూన్ 30న దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను సీల్డ్ కవర్‌లో సమర్పించాలని సుప్రీంకోర్టు సూచించింది.గంగిరెడ్డికి వెంటనే బెయిల్ మంజూరు చేయాలంటూ.. అతడి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి న్యాయవాదిపై ధర్మాసనం ఒకింత ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇది హత్య కేసు.. బెయిల్ వ్యవహారాలు ఆచితూచి ఉంటాయి. చాలా సాక్ష్యాలు ఉన్నాయి. బెయిల్ కోసం వేచి చూడాల్సిందే" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

## తెలుగు రాష్ట్రాల్లోని రైలు ప్రయాణికులకు శుభవార్త



హైదరాబాద్: సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు ముఖ్యమైన రైళ్లను తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ముఖ్యమైన స్టేషన్లలో ఆపాలంటూ దీర్ఘకాలంగా రెండు రాష్ట్రాల ప్రజలు చేస్తున్న డిమాండ్లపై రైల్వే మంత్రిత్వశాఖ సానుకూలంగా స్పందించింది.తనకు వచ్చిన డిమాండ్లపై కిషన్‌రెడ్డి .. కొద్ది రోజుల కిందటే రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఆయా స్టేషన్లలో వివిధ ముఖ్యమైన రైళ్లను ఆపడం ద్వారా ప్రజలకు కలిగే సౌకర్యం గురించి వివరించారు.దీనిపై అధికారులతో మాట్లాడిన రైల్వే మంత్రి.. ఈ డిమాండ్లకు అంగీకరిస్తూ ఆయా రైల్వే స్టేషన్లలో వివిధ ప్రధానమైన రైళ్లను ఆపనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలోని బెల్లంపల్లి, సిర్పూర్-కాగజ్‌నగర్, మహబూబ్‌నగర్, షాద్‌నగర్, గద్వాల్ రైల్వే స్టేషన్లలో, ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్ల, నడికుడి, సత్తెనపల్లి, డోర్నకల్, బొబ్బిలి, దువ్వాడ, పీలేరు స్టేషన్లలలో వివిధ రైళ్లను ఆపనున్నట్టు రైల్వేశాఖ వెల్లడించింది.

## జీహెచ్ఎంసీలో 26 మంది డిప్యూటీ కమిషనర్లు బదిలీ



హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో భారీగా డిప్యూటీ కమిషనర్లు బదిలీ అయ్యారు. మొత్తం 26 మంది డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేస్తూ జీహెచ్ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు.సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల కమిషనర్, జోనల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. కింది స్థాయిలో పనిచేస్తున్న డీసీలను కూడా బదిలీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 30 మంది డిప్యూటీ కమిషనర్లు ఉండగా.. వారిలో 26 మందిని బదిలీ చేశారు. గతంలో నలుగురు డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేశారు.

# సంపాదకీయం

బుధవారం 19-07-2023

## వలంటీర్ వ్యవస్థపై దుమారం !

జనసేనాని పవన్ కళ్యాణ్ వలంటీర్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఇది సమాంతర వ్యవస్థగా రూపొందించారని మండిపడ్డారు. నిజానికి ఇది ఉన్న పంచాయితీరాజ్ వ్యవస్థను దెబ్బతీసేదిగా ఉందని ఎదురుదాడికి దిగారు. ప్రభుత్వం నుంచి గౌరవభృతి పొందుతున్నప్పటికీ అత్యధిక వలంటీర్లు అధికార వైసీపీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు. గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలని పెట్టి అలాగే చేశారు. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ప్రజలకు సంబంధించిన సమస్త సమాచారం వలంటీర్ల వద్ద ఉంటోందన్నది ప్రధాన ఆరోపణ. వారి నుంచి ఆ సమాచారం అధికార పార్టీకి చేరుతోంది. పవన్ కల్యాణ్ కారణంగా ఇప్పుడు వలంటీర్ల వ్యవస్థపై చర్చ మొదలయ్యింది. పార్టీ కార్యకర్తలనే వలంటీర్లుగా నియమించా మని మంత్రులు, శాసనసభ్యులు అనేక సందర్భాలలో బహిరంగంగా చెప్పుకొచ్చారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేయకపోయినా, విమర్శించినా పీకిపారేస్తామని కూడా ప్రకటించారు. చంద్రబాబు ప్రభుత్వం ఉన్నప్పుడు జన్మభూమి కమిటీలు ఉండేవి. అయితే, ప్రభుత్వం నుంచి వారికి పారితోషికం ఉండేది కాదు. జన్మభూమి కమిటీలపై అవినీతి ఆరోపణలు పెల్లుబికాయి. చంద్రబాబు అప్రతిష్ఠపాలు కావడానికి జన్మభూమి కమిటీలు కూడా దోహదపడ్డాయి. గ్రామస్థాయిలో పార్టీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవ డానికి వలంటీర్ వ్యవస్థను జగన్ బాగా ఉపయోగించుకుంటున్నారు. ఇదే తమకు ఎన్నికల్లో దెబ్బ కొడుతుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా బాగా నమ్మారు. అందుకే ఈ వ్యవస్థపై ఘాటుగానే ఎదురుదాడికి దిగారు. దీంతో ఇప్పుడు సమాంతర వ్యవస్థపై వమర్శలు ప్రతివిమ ర్శలు వస్తున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో వలంటీర్లు కీలకం అని జగన్ వాదిస్తున్నారు. నిజానికి దీంతో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యింది. గ్రామస్థాయిలో ప్రభుత్వంతో అవసరం ఉన్నవారందరూ వలంటీర్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి కల్పించారు. ప్రభుత్వోద్యోగుల మాదిరిగా జవాబుదారీతనం లేకపోయినా గ్రామ, వార్డు స్థాయిలో వలంటీర్లు లేకుండా పనులు జరగని పరిస్థితి వచ్చింది. వీరిని అధికార పార్టీ తనకు అనుకూలంగా మలుచు కుంటూ వచ్చింది. ఓటర్ల మనసు మార్చడం వారిని పోలింగ్ బూత్‌లకు తరలించే బాధ్యతను కూడా వలంటీర్లు చేపట్టడాన్ని స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా చూశాం. ప్రయోజనాలు నెరవేరడంతో సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ వ్యవస్థపై మరింతగా ఆధారపడటం మొదలుపెట్టారు. ఆయా వలంటీర్ల పరిధిలోని ఓటర్ల సమస్త సమాచారాన్ని సేకరించి పెట్టుకున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు జవాబుదారీతనం లేని ఈ వలంటీర్ల వ్యవస్థ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కీలకంగా మారింది. ఈ వ్యవస్థ పట్ల ఆగ్రహంగా ఉన్న ప్రతిపక్షాలు కూడా తాము అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పలేకపోతున్నాయి. వలంటీర్లకు కోపం తెప్పిస్తే ఎన్నికల్లో వారు నష్టం చేస్తారేమోనన్న భయం ప్రతిపక్షాలను వేధిస్తోంది. నిజానికి వలంటీర్ల వ్యవస్థ అమల్లోకి వచ్చాక పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైంది. లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఆరో వేలుగా మారిపోయారు. వార్డు సభ్యులు, సర్పంచుల అవసరం ప్రజలకు లేకుండా వలంటీర్లు దూరిపోయారు. ఎవరికి ఏది కావాలన్నా వలంటీర్లనే ఆశ్రయించడం మొదలైంది. దీంతో గ్రామస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం బలహీనపడి వలంటీర్లు బలపడ్డారు. తమకు కేటాయించిన యాభై ఇళ్ళపై అజమాయిషీ చెలాయించే అవకాశం రావడంతో భవిష్యత్తు గురించి ఆలోచించకుండా ఐదువేల జీతానికే వలంటీర్లు సంతృప్తి పడిపోతున్నారు. తహశీల్దార్ అయినా, కలెక్టర్ అయినా వలంటీర్లు చేసిన సిఫారసులనే ఆమోదించే పరిస్థితి కల్పించారు. దీంతో వలంటీర్ల వ్యవస్థ సమాంతర ప్రభుత్వ వ్యవస్థగా మారిపోయింది. సర్పంచులు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను కోల్పోయారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు మాత్రమే కాదు... శాసనసభ్యులకు కూడా గ్రామ ప్రజలతో ఏం సంబంధం లేకుండా పోయింది. ప్రభుత్వ స్థాయిలో వ్యవహారాలు, వ్యక్తిగత పనులకు మాత్రమే ఎవరైనా శాసనసభ్యులను కలుస్తున్నారు. శాసనసభ్యులకు గ్రామ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు లేకుండా పోవడం అధికార పార్టీకి కూడా మంచిది కాదన్న భావన ఉంది. వలంటీర్లుగా నియమితులైనవారిని మినహాయిస్తే గ్రామస్థాయిలో అధికారపార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలపై పట్టు కోల్పోయారు. వలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ప్రతిపక్షా లకు అనుకూలంగా ఉండే ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో వలంటీర్ల వ్యవస్థపై ప్రతిపక్షాలు ఆగ్రహంగా ఉన్నాయి. ఇదే విషయాన్ని గతంలో టిడిపి విమర్శించింది. ఇప్పుడు జనసేనాని కూడా ఘాటుగానే విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వలంటీర్ల వ్యవస్థను తీసుకుని వచ్చారు. ప్రజలకు కొంతవరకు ఉపయోగపడుతున్నప్పటికీ...అనేక ఇతర విషయాలలో వివాదాస్పదమైంది. వలంటీర్లు ప్రభుత్వోద్యోగులా, అధికారపార్టీ కార్యకర్తలా అంటే చెప్పలేని పరిస్థితి. వలంటీర్లకు ప్రభుత్వ ఖజానా నుంచి నెలకు 5వేల వంతున గౌరవ భృతి చెల్లిస్తున్నారు. మహిళల అదృశ్యం వెనుక వలంటీర్ల హస్తం ఉందన్న ఆరోపణలు దుమారం రేపింది. తనకు సమాచారం ఉందని, కేంద్రం నిఘా పెట్టిందని పనిలోపనిగా చెప్పారు. దీంతో అధికార పార్టీ వాళ్లు వలంటీర్లను రెచ్చగొట్టారు. అధికార వైసీపీ ప్రోద్బలం, అండదండలతో వలంటీర్లు రాష్ట్రవ్యాప్తంగా పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మలను దహనం చేయడమే కాకుండా ఆయన చిత్రపటాలను చెప్పులతో తొక్కారు. వైసీపీ నాయకులతో కలిసి వలంటీర్లు ఆందోళన చేయడమేమిటనే విమర్శలకు ఇప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉంది. పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని మంత్రి రోజా తదితరులు డిమాండ్ చేశారు. తమ వద్దకు వచ్చే ప్రజల అవసరాలను తీర్చడంద్వారా గ్రామ, వార్డు స్థాయి కార్యకర్తలు, నాయకులు ఎదుగుతూ వచ్చారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఫలితంగా అధికార వైసీపీ కార్యకర్తల్లో కూడా తీవ్ర అసంతృప్తి నెలకొంది. వలంటీర్లను పోషిస్తున్న ప్రభుత్వం స్థానిక వ్యవస్థలను నిర్వీర్యం చేయడం మంచిదా అన్నదే సమస్య.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్ష సమావేశం

### నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి.




నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :- మంగళవారం నాడు నంద్యాల పోలీస్ ప్రధాన కార్యాలయంలో నుండి జిల్లా ఎస్పీ నంద్యాల ,ఆత్మకూరు,డోన్,ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లు , సర్కిల్ పోలీస్ మరియు స్టేషన్ల యొక్క అధికారులతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు .నేర నియంత్రణకు మరియు గంజాయి,పీడిఎస్ రైస్,నాటుసారాయి మొదలగు అక్రమ రవాణా కార్యకలాపాలు చేస్తున్న వారి పై ఉక్కు పాదం మోపలి అంటే విజిబుల్ పోలీసింగే ప్రధాన ఆయుధం కావున విజిబుల్ పోలిసింగ్ ను ప్రతి రోజు నిర్వహించాలని .తద్వారా నేరాలను నివారించ గలుగుతామన్నారు . దర్యాప్తు అంశాలలో, విధి నిర్వహణలో అలసత్వం వహించే అధికారులు తీరు మార్చుకో లేకపోతే మూల్యం చెల్లించక తప్పదనీ జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు.

గంజాయి అక్రమ రవాణా కార్యకలాపాలు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపేలాగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, తూర్పు ప్రాంతాల నుండి గంజాయి నంద్యాల జిల్లా కు రవాణ కాకుండా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి అని, నేర నియంత్రణ కొరకు పోలీస్ అధికారులు అందరూ పటిష్టముగా సమన్వయంతో విధి నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ గారు అధికారులు అందరికీ తగిన సూచనలు చేశారు. ఏదైనా సమస్య గ్రామాలలో చిన్నగా ఉన్నప్పుడు పోలీసు అధికారులు దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించినట్లయితే అది శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జె.వి సంతోష్ , డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సిఐ జయరాములు , ఎస్సై లు సూర్యమౌళి హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు

### శిక్షణ తరగతుల్లో భూమా అఖిలప్రియ కుటుంబంతో నాయకులు



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 18 విభారె న్యూస్:- తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు మంగళవారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ శిక్షణా తరగతుల్లో ఓటర్ వెరిఫికేషన్, ఆర్టిఎస్ వాట్సాప్ గ్రూప్ల విశిష్టతను, మన టిడిపి యాప్ ప్రత్యేకతల గురించి పార్టీ నియమించిన ట్రైనర్స్ వివరించడం జరిగింది. అనంతరం భూమా అఖిలప్రియ కార్యకర్తలకు, నాయకులకు దిశ, నిర్దేశాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భార్గవ్ రామ్, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని, మెట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు మండలం లో విద్యాశాఖాధికారి అపరిశుభ్రతకు తాఖీదు



నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కే.జి.బి.వి పాఠశాల మరియు ఏ.పి. మాడల్ పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి . ఉపాధ్యాయుల పని తీరును. బోధనను, విద్యార్థుల నోట్సులను స్వయంగా తనిఖీ చేశారు. అదే విధంగా యూనిఫాం డ్రైస్, జే.వి.కె. స్కూలు డ్రాప్ అవుట్ మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని, ఇందులో భాగంగా అన్ని ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో ఐ.ఎఫ్.పి లను ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ టీ.వీ లను ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేట్ పాఠశాలలను మించి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను కల్పించారని, ఇక మిగిలింది ఉపాధ్యాయుల కర్తవ్యం మాత్రమేనని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలియజేశారు. కే.జీ.బీ.వి. బండి అత్మకూర్ నందు పాఠశాలను మరియు విద్యార్థిని ల డార్మెంటరీ అపరిశుభ్రంగా మరియు అధ్వానరీతిలో శుభ్రం చేయకుండా విధుల పట్ల నిర్లక్షం వహించిన కే.జీ.బీ.వి.ప్రిన్సిపల్ బండి అత్మకూర్ కు " తాఖీదు " ఇవ్వడం జరిగినది. మరియు జిల్లా పరిషత్ వున్నత పాఠశాల బండి అత్మకూర్ లో ఎం.డి.ఎం ఏజెన్సీ వారిని మెను ప్రకారం తాజా కూరగాయలతో వంట చేయువలయును అని ప్రధానోపాధ్యాయుల వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. తరువాత మండల విద్యాశాఖాధికారి గారి కార్యాలయం లో ఎం.ఐ.ఎస్, సి.అర్.పి లతో సమావేశం జరిపి జి.ఇ.అర్. ని వెంటనే వాలెంటీర్ ద్వారా పూర్తి చేయువలయును అని అదేశించడమైనది.

# నంద్యాల ప్రజలకు తాగునీటి కోసం వెలుగోడు నీరు




నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :- నంద్యాల ప్రజలకు తాగునీరు కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామున్ ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు వెలుగోడు రిజర్వాయర్ నుంచి 100 క్యూసెక్కుల నీటిని కెసి కెనాల్ ద్వారా నంద్యాల కు తాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేసారని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి ఓ ప్రకటనలో మంగళవారం నాడు తెలిపారు.

# టీటీడీ ఛైర్మన్ రేస్ లో కాటసాని



నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :-:ఆగస్ట్ 12 తేదీ తో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి టీ టీ డీ మెంబర్ పదవి కాలం ముగుస్తుంది .తి?రిగి కొత్త పాలకమండలి లో మెంబర్ గా అవకాశం సీఎం జగన్మోహన్ రెడ్డి ఈస్తారా లేక అందరి అంచనాలు తలకిందులు చేస్తూ టీటీడీ ఛైర్మన్ గా చేస్తారా..అన్న చర్చ జరుగుతుంది.ఒకే అసెంబ్లీ నుంచి ఆరు దఫాలుగా ఎమ్మెల్యే గా గెలుపొంది రికార్డ్ సాధించారు.వాస్తవంగా ఈ గెలుపుకు టిటిడి మెంబర్ పెద్ద పదవి కాటసాని కీ కానే కాదని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతే గాక వైఎస్ఆర్ కుటుంబానికి నమ్మినబంటు . కాటసాని కీ ఎలాగూ ఇప్పుడు మినిస్టర్ ఇచ్చే అవకాశం లేదు కాబట్టి టిటిడి ఛైర్మన్ పోస్ట్ సరి పెట్టి ఎన్నికలు ముగిసిన అనంతరం పార్టీ అధికారంలోకి వస్తే మినిస్టర్ ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు..టీటీడీ బోర్డు మెంబర్ గా. జిల్లా వైఎస్ఆర్ ప్రెసిడెంట్ హోదా లో నాయకులకు నిజాయతీ గా దర్శనం చేయించారు. టిటిడి ఛైర్మన్ పోస్ట్ దక్కవచ్చునని ప్రజల అంచనాలు ...బెస్ట్ ఆఫ్ లక్ కాటసాని..

# నంద్యాల జిల్లాలో జగనన్న తోడు 17.691 మందికి 45.90 లక్షలు జమ




నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్:- నంద్యాల జిల్లాలో జగనన్న తోడు పథకం క్రింద చిరు వ్యాపారులకు 7 విడత మొత్తం 17,691 మంది లబ్ధిదారులకు రూ.45.90 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసామని కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామున్ తెలిపారు. మంగళవారం జరిగిన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, మెప్మా పీడీ శోభ, ఎల్డిఎం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ...

### ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :- నంద్యాల మండలం పోలూరు గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 548 మందికి కావలసిన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మరిన్ని సమస్యలకు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఇంతటి కార్యక్రమాలను అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న కి ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డికి పోలూరు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశామని ఎంపీపీ తెలిపారు. ప్రజలకు అవసరమైన 11రకాల దృవీకరణ పత్రాలను సిబ్బంది గుర్తించి ఉచితంగా అందజేస్తున్నరని అన్నారు . సాధారణంగా కుల, ఆదాయ, కుటుంబ, రేషన్ కార్డు విభజన వంటి దృవీకరణ పత్రాలు సద్వినియోగం చేసుకోవాలని గతంలో ఏ సర్టిఫికెట్ తీసుకోవాలన్న రోజుల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండేదని, ప్రజలు కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ప్రజలు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ నంద్యాల మండల కన్వీనర్ బసవేశ్వర రెడ్డి గ్రామ సర్పంచ్ ప్రతాప్ వైస్ సర్పంచ్ బాలచంద్రారెడ్డి మునగాల సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం వైసిపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి పై రెడ్డి సుధాకర్ రెడ్డి సాయిరాం రెడ్డి మరియు గ్రామ నాయకులు ప్రభుత్వ అధికారులు వాలంటీరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్ల పై పని భారం తగ్గించాలని డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీసు ముట్టడి







కర్నూలు, జులై 18విభారె న్యూస్ : ఆశా వర్కర్లపై పని భారం విపరీతంగా పెంచుతున్న ప్రభుత్వం వేతనాలు పెంచడంలో మాత్రం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు పేర్కొన్నారు ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశ వర్కర్లు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఈ ముట్టడి కార్యక్రమానికి హాజరయ్యారు సుమారు రెండు గంటల పాటు ఈ కార్యక్రమం కొనసాగించారు జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎండి అంజిబాబు ఏం గోపాల్ జిల్లా కార్యదర్శ రమిజాబి మారెళ్ళ విజయ్ సిహెచ్ సాయి బాబా లు మాట్లాడారు ఆశా వర్కర్లు చాలాకాలంగా వేతనాల పెంపుదల కోసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం పెరిగిన పని భారం తగ్గించాలని కోరుతున్న ఏ ఒక్క సమస్య ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఆశ వర్కర్లపై పై అధికారుల వేధింపులు చాలా తీవ్రంగా ఉన్నాయని తెలిపారు ఏఎన్ఎంలు చేయాల్సిన 9 యాప్ లు ఆశ వర్కర్లను బెదిరించి పని చేయించుకుంటూ వేధింపులకు గురి చేస్తున్నారని సిఐటి యు నాయకులు విమర్శించారు ఆశా వర్కర్ల పై సచివాలయ సిబ్బంది వేధింపులు కూడా తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు ఆశ వర్కర్లు అనారోగ్యానికి గురైన సెలవులు మంజూరు చేయకుండా పని చేయించుకుంటున్నారని తెలిపారు మెట ర్నరీ లీవులు గాని మెడికల్ లీవులు గాని పండుగ సెలవులు గాని ఏవీ వీరికి వర్తింప చేయడం లేదని వ్యక్తం చేశారు ఆశా వర్కర్ లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని తెలిపారు ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు ప్రభుత్వం ఇస్తున్న పదివేల జీతం సరిపోవడంలేదని ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం 2జి సిమ్ములు ఇవ్వడం వలన యాప్లు సరిగ్గా పనిచేయడం లేదని నెట్వర్క్ లేని చోట ఆశ వర్కర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఏఎన్ఎంలు బెదిరింపుల కు గురి చేస్తున్నారని జీవితంలో కోత విధిస్తున్నారని తెలిపారు నాణ్యమైన సెల్ ఫోన్లు ఫోర్ జి సిమ్ములు ఇస్తే తాము పనిచేయడానికి వెనకాడమని అన్నారు ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రానున్న కాలంలో మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వం దిగి రాకపోతే నిర వదిక క సమ్మె కు కూడా వెనుకడమని సిఐటి యు నాయకులు హెచ్చరించారు అనంతరం ముట్టడి కార్యక్రమం చేస్తున్న ఆశ వర్కర్ల దగ్గరకు డి ఎం అండ్ హెచ్ ఓ వచ్చి సి ఐ టి యు ప్రతినిధుల బృందం ఇచ్చిన మెమొరండం తీసుకున్నారు ఆశాల ను ఉద్దేశించి రామ గిడ్డయ్య గారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల పై వేధింపులు చేసిన మెడికల్ ఆఫీసర్లు ఏఎన్ఎంల పేర్లు వివరాలు సమర్పిస్తే డిపార్ట్మెంట్ గా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు తన పరిధిలో లేని డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని సభా ముఖంగా తెలియజే షారు వ్యక్తుల మీద జరుగుతున్న వేధింపులను తన దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ ముట్టడి కార్యక్రమంలో ఆశా వర్కర్లలీడర్లు శివలక్ష్మి రమిజా బి. రాధా శేషమ్మ మాధవి సుబేదా త్రివేణి శోభారాణి తదితరులు నాయకత్వం వహించారు. . ఆశా వర్కర్ల ధర్నా లో మాట్లాడుతున్న సిఐ టి యు జిల్లా కార్యదర్శి ఎం.డి అంజిబాబు


## 23న జరిగే కార్మిక సంఘాల సదస్సును జయప్రదం చేయండి ఏఐటీయూసీ

కర్నూలు, జులై 18విభారె న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశ్ కి బచావో మోడీ హటావో అన్న నినాదంతో ఆగస్టు 9 తారీకు విజయవాడ జరిగే మహా పడవ్ శ్రామిక జన గర్జనను జయప్రదం చేయాలని ఈనెల 23న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎస్టీ భవన్లో సదస్సు జయప్రదం చేయాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈరోజు ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి బి వెంకటేష్ అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునియప్ప నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కడుపుపడుతూ కార్పొరేట్ కొమ్ము కాస్తున్నానని విమర్శించారు అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఈ దేశ జాతీయ సంపదని ప్రవేట్ వ్యక్తులకు అప్ప చెప్పడం చాలా దారుణమని విమర్శించారు విశాఖ స్టీల్ ప్లాంట్ ని లాభాల్లో ఉన్న ఫ్యాక్టరీ ఆదానికి ఇవ్వాలని నష్టాల్లో ఉందని కేంద్ర ప్రభుత్వం చిన్న సాకుతో స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం చాలా దారుణమని వారు అన్నారు ఈనెల 23న కర్నూలు నగరంలోజరిగే కార్మిక సంఘాల సదస్సును జయప్రదం చేయాలని అదేవిధంగా ఆగస్టు 9న విజయవాడలో జరిగే శ్రామిక జన గర్జని అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని ఆగస్టు 6. 7.న మానవహారం బైక్ ర్యాలీలు చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ జిల్లా కదర్శి పులగం మద్దిలేటి ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రహిమాన్ మల్లన్న కృష్ణ ఇర్మియ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రాము ఈశ్వర్ రెడ్డి స్వాములు అమలు వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్ హనుమంతు రవి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబూలాల్ ఏసన్న షాలు హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం రంగనాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష లో 11 రకాల సర్టిఫికెట్లు

**రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్ నంద్యాల**

నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :- మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు ఓ ప్రకటనలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం అయిన జగనన్న సురక్ష ప్రజలకు సహాయం చేయడానికి వాలంటీర్లు ప్రతి గడపకు . చేరుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించినట్లు



తెలిపారు . ప్రజలకు అవసరమైన పథకాలు లేదా సర్టిఫికేట్‌లకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించడానికి ప్రభుత్వ అధికారుల తో పాటు గ్రుహ సారధులు. కౌన్సిలర్లు . ప్రతి ఇంటికి వెల్లి సమగ్ర సర్వేను నిర్వహిస్తోందన్నారు .సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సచివాలయంలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు శిబిరాలు ధృవపత్రాలను పంపిణీ చేయడానికి,పౌరుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఒక వేదికగా పనిచేస్తున్నాయని అన్నారు. 19 వతేదిన. రైతు నగరం 1--2. ఎకలవ్య నగర్. సాయిబాబా నగర్. షాదిక్ నగర్. లో . ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్యాంపు లు ఏర్పాటు చేసామని తెలిపారు.

# యల్ కే తండా ప్రభుత్వ పాఠశాలకు స్టేషనరీ వితరణ

**రోటరీ క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి**



నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ అధ్యక్షులు కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి దంపతుల ఆర్థిక సహకారంతో గడివేముల మండలం యల్ కే తండాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, స్కూలుకు సంబంధించిన స్టేషనరీ ని మంగళవారం నాడు వితరణ గా ఇచ్చారు . ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వారి చదువుల కోసం నోట్ పుస్తకాలను, పలకలను, పాఠశాలకు అవసరమైన స్టేషనరీ పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు , వచ్చిన అవకాశాలను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యల్ కే తండా గ్రామ సర్పంచ్ బిలావత్ నాయక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం నుంచి మా ప్రాంతానికి వచ్చి మా విద్యార్థుల చదువులకు సంబంధించిన వస్తువులు అందజేసిన రోటరీ క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రోటరీ మెంబర్లు మునగాల మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, లాయర్ అశోక్ రెడ్డి, సుధ ప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల రైల్వే స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలి

**సీపీఐ నాయకుల డిమాండ్**

నంద్యాల మా ప్రతినిధి జూలై 18 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా కేంద్రమైన రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలని . లిఫ్టు. ఎక్స్ లెటర్. ఏర్పాటు చేసి. నూనెపల్లి వద్ద ఉన్న గేటును తెరిపించి అండర్ గ్రౌండ్ బిర్జీ నిర్మాణం చేయాలని. కరోనా సమయంలో తొలగించిన రైళ్లను పున: ప్రారంభించాలని సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే స్టేషన్ మేనేజర్. దొరై స్వామి కి వినతిపత్రం అందించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు. ఏ సుబ్బరాయుడు సిపిఐ నాయకులు. మా భాష రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31వ తేదీ కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి గౌస్ దేశాయ్ పిలుపు




కర్నూలు, జులై 18విభారె న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించాలని, జిల్లాను సర్వతో ముఖాభివృద్ధి చేయాలని, అందుకు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని, జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మాణం కోసం 8 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలనే, ముఖ్యమైన డిమాండ్లతో పాటు పెరిగే నిత్యవసర వస్తువుల ధరలను కూరగాయల, ధరలను కరెంట్ చార్జీలను ,ఆర్టీసీ చార్జీలను, ఇంటి పన్నులను ,చెత్త పన్నును రద్దు చేయాలని, డిమాండ్లతో ఈ నెల 26వ తేదీ నుండి, 31వ తేదీ వరకు ఆదోని నుండి కర్నూలు వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, పేద, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,కార్మికులు తమయొక్క మద్దతు తెలియజేసి, సిపిఎం పార్టీ చేపట్టబోయే ఆందోళన పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని, మండి బజారు ,మాసం భాష దర్గా ఏరియా ఉస్మానియా కాలేజ్ రోడ్ ,పెదపాడు ఖానా , బెకర్ కట్ట ,కవ్వాడిగేది ,గరీబ్ నగర్, గడ్డ, ప్రాంతాలను పాదయాత్ర ద్వారా చుట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ దేశాయి, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ,సిపిఎం జిల్లా నాయకులు ఎం రాజశేఖర్ ,సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు, వివిధ సర్కిల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కబంద హస్తాల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని మరొకసారి గుర్తు చేశారు .ఆంధ్రప్రదేశ్కి మరి ముఖ్యంగా రాయలసీమకి,కర్నూలు జిల్లా కి తీవ్రమైన అన్యాయం బిజెపి ప్రభుత్వం చేసిందని ,రాయలసీమ నుండే అనేకమంది అతిరథ మహారథులు, ప్రధానులు, రాష్ట్రపతులు ,ముఖ్యమంత్రులు, అయినప్పటికీ ,ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా, ఈరోజు రాయలసీమ కర్నూలు జిల్లా పరిస్థితి ఉందని వారు ఘాటుగా విమర్శించారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, విభజన హామీలు అమలు చేస్తామని, చెప్పిన బిజెపి 2014లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాటి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు మొట్టమొదటి జాతీయ పతాకాన్ని విభజన ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు కొండారెడ్డి బురుజు సాక్షిగా ఎగురవేసిన ,సందర్భంగా 14 రకాల హామీలు ఇచ్చారని ఆయన ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో కూడా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేక పోయిందని, కాబట్టే వైసీపీ వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ,రాయలసీమ, కర్నూలు జిల్లాకు మేలు జరిగే ఆ రకంగా జిల్లాలో సర్వతో ముఖాభివృద్ధి చేసి కోసిగి ,ఆలూరు, ఆదోని లాంటి ,ప్రాంతాలలో వలసలను ఆపి ,టమాటా జ్యూస్ పత్తి అటువంటి భారీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి వైసిపి కూడా మోసం చేసిందని, కాబట్టి టిడిపి ,బిజెపి ,వైసిపి మూడు పార్టీలు కూడా, ఈ రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేశాయని ,ప్రజలు గమనించాలనే వాస్తవాలు తెలుసుకోవాలని ,వారు ప్రజలను కోరారు. 2019 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి కి ఈ జిల్లాలో 14 ఎమ్మెల్యేలు ,ఇద్దరు ఎంపీలు, ఆనాడు కట్టబెట్టినప్పటికీ ఈ ఐదు సంవత్సరాల్లో ఒరిగింది శూన్యమని వారు ధ్వజమెత్తారు. ఇద్దరు మంత్రులు, ఉండి ఏం చేస్తున్నారు ఈ జిల్లా అభివృద్ధి కోసం అని వారు ప్రశ్నించారు? ఇప్పటికైనా ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ,పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని ,మరి అదే విధంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం కోసం, ఈ జిల్లాను వర్షాలతో కాకుండా, ప్రాజెక్టులతో పంట పొలాలు పండించి, సస్యశ్యామలం కావాలంటే ,ఎనిమిది వేల కోట్ల రూపాయలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆ రకంగా ఇవ్వాలని ఈ డిమాండ్లతో ఈనెల 31వ తేదీన భారీ ఎత్తున ముట్టడి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ చేపట్టబోతా ఉందని, ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ ,కార్మిక ,కర్షక పేద, మధ్యతరగతి ప్రజానీకం అందరు కూడా, మద్దతు ఇవ్వాలని, ఆ రకంగా సిపిఎం పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని, రాబోయే కాలంలో సిపిఎం పార్టీ చేపట్టబోయే ఆందోళన పోరాటాలకు సహకారం అందించాలని కోరారు.ఈనెల 31వ తేదీ కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

గౌస్ దేశాయ్ పిలుపు ప్రజా సమస్యలు పరిష్కరించాలని, జిల్లాను సర్వతో ముఖాభివృద్ధి చేయాలని, అందుకు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని, జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మాణం కోసం 8 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలనే, ముఖ్యమైన డిమాండ్లతో పాటు పెరిగే నిత్యవసర వస్తువుల ధరలను కూరగాయల, ధరలను కరెంట్ చార్జీలను ,ఆర్టీసీ చార్జీలను, ఇంటి పన్నులను ,చెత్త పన్నును రద్దు చేయాలని, డిమాండ్లతో ఈ నెల 26వ తేదీ నుండి, 31వ తేదీ వరకు ఆదోని నుండి కర్నూలు వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, పేద, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,కార్మికులు తమయొక్క మద్దతు తెలియజేసి, సిపిఎం పార్టీ చేపట్టబోయే ఆందోళన పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని, మండి బజారు ,మాసం భాష దర్గా ఏరియా ఉస్మానియా కాలేజ్ రోడ్ ,పెదపాడు ఖానా , బెకర్ కట్ట ,కవ్వాడిగేది ,గరీబ్ నగర్, గడ్డ, ప్రాంతాలను పాదయాత్ర ద్వారా చుట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ దేశాయి, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ,సిపిఎం జిల్లా నాయకులు ఎం రాజశేఖర్ ,సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు, వివిధ సర్కిల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కబంద హస్తాల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని మరొకసారి గుర్తు చేశారు .ఆంధ్రప్రదేశ్కి మరి ముఖ్యంగా రాయలసీమకి,కర్నూలు జిల్లా కి తీవ్రమైన అన్యాయం బిజెపి ప్రభుత్వం చేసిందని ,రాయలసీమ నుండే అనేకమంది అతిరథ మహారథులు, ప్రధానులు, రాష్ట్రపతులు ,ముఖ్యమంత్రులు, అయినప్పటికీ ,ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా, ఈరోజు రాయలసీమ కర్నూలు జిల్లా పరిస్థితి ఉందని వారు ఘాటుగా విమర్శించారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, విభజన హామీలు అమలు చేస్తామని, చెప్పిన బిజెపి 2014లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాటి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు మొట్టమొదటి జాతీయ పతాకాన్ని విభజన ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు కొండారెడ్డి బురుజు సాక్షిగా ఎగురవేసిన ,సందర్భంగా 14 రకాల హామీలు ఇచ్చారని ఆయన ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో కూడా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేక పోయిందని, కాబట్టే వైసీపీ వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ,రాయలసీమ, కర్నూలు జిల్లాకు మేలు జరిగే ఆ రకంగా జిల్లాలో సర్వతో ముఖాభివృద్ధి చేసి కోసిగి ,ఆలూరు, ఆదోని లాంటి ,ప్రాంతాలలో వలసలను ఆపి ,టమాటా జ్యూస్ పత్తి అటువంటి భారీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి వైసిపి కూడా మోసం చేసిందని, కాబట్టి టిడిపి ,బిజెపి ,వైసిపి మూడు పార్టీలు కూడా, ఈ రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేశాయని ,ప్రజలు గమనించాలనే వాస్తవాలు తెలుసుకోవాలని ,వారు ప్రజలను కోరారు. 2019 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి కి ఈ జిల్లాలో 14 ఎమ్మెల్యేలు ,ఇద్దరు ఎంపీలు, ఆనాడు కట్టబెట్టినప్పటికీ ఈ ఐదు సంవత్సరాల్లో ఒరిగింది శూన్యమని వారు ధ్వజమెత్తారు. ఇద్దరు మంత్రులు, ఉండి ఏం చేస్తున్నారు ఈ జిల్లా అభివృద్ధి కోసం అని వారు ప్రశ్నించారు? ఇప్పటికైనా ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ,పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని ,మరి అదే విధంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం కోసం, ఈ జిల్లాను వర్షాలతో కాకుండా, ప్రాజెక్టులతో పంట పొలాలు పండించి, సస్యశ్యామలం కావాలంటే ,ఎనిమిది వేల కోట్ల రూపాయలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆ రకంగా ఇవ్వాలని ఈ డిమాండ్లతో ఈనెల 31వ తేదీన భారీ ఎత్తున ముట్టడి కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ చేపట్టబోతా ఉందని, ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ ,కార్మిక ,కర్షక పేద, మధ్యతరగతి ప్రజానీకం అందరు కూడా, మద్దతు ఇవ్వాలని, ఆ రకంగా సిపిఎం పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని, రాబోయే కాలంలో సిపిఎం పార్టీ చేపట్టబోయే ఆందోళన పోరాటాలకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామకృష్ణ నాగ స్వాములు ఈశ్వర్ ఫైరోస్ మోసామియా మొహమ్మద్ హుస్సేన్ గోరా భాయ్ హర్షద్ ఖాదర్ సాదిక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# ఉమెన్ చాంది మరణం పార్టీకి తీరని లోటు.

**- ఎం సుధాకర్ బాబు.**



కర్నూలు జూలై 18 విభారె న్యూస్. ఉమెన్ చాందీ మరణం పార్టీకి తీరనిలోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు కొనియాడారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఉమెన్ చాంది సంతాప సభలో ఉమెన్ చాంది చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి సుధాకర్ బాబు మాట్లాడుతూ కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఏఐసీసీ ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ ఉమెన్ చాందీ 12 సార్లు యమ్. యల్.ఎ .గా వరుస విజయాలతో ఓటమి లేకుండా 50 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజల మన్ననలు పొంది చరిత్ర సృష్టించిన సీనియర్ రాజకీయ నాయకులు వారి జీవిత చరిత్ర కొత్తతరం రాజకీయ నాయకులకు ఒక ఆదర్శంగా నిలిచారని రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి చేయాలని పరితపించిన వ్యక్తి ఉమెన్ చాందీని ఆయన ఆశయాలు మనందరమూ కొనసాగించాలని,వారి పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆయన మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుగా భావిస్తూ వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియ జేస్తున్నామని సుధాకర్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసీసీ ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ గుప్త, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యు సత్యరాజ్, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు అమరేంద్ర రెడ్డి, సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం లాజరస్ ఐ ఎన్ టి యు సి నాయకులు ప్రభాకర్ రెడ్డి మద్దిలేటి మహిళా కాంగ్రెస్ నాయకులు రాధిక, అయ్యమ్మ మొదలగు వారు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య





ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 18 విభారె న్యూస్ :- జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని , దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీడెబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సభ్యులు నిజాముద్దీన్, తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, కోశాధికారి నాగరాజు, తాలూకా గౌరవ అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు.. మహానంది మండల వార్త విలేకరి మధుపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మండల తాసిల్దార్ హరినాధరావుకు, పట్టణ సిఐ రమేష్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద విలేకరులు శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు ఎంతవరకు సమంజసం అన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఖాశిం వలి, ప్యాపిలి ప్రసాద్, అక్షింతల శ్రీనివాసులు, అరుణ్, ముల్లా.మహమ్మద్ హుస్సేన్, డిడి8 భాష, జనం దాసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ తీర్థం పుట్టాలమ్మ ఆలయానికి రూ.50 వేలు విరాళం

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 18 విభారె న్యూస్ :- మండలంలోని శ్రీ రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రానికి ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీనాథ్ రెడ్డి అల్లుడు రామ కార్తికేయ రెడ్డి ఆలయ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 50 వేలు ఈవో సాయి జయ చంద్రారెడ్డికి అందజేశారు. యు.ఎస్.ఎ (ఫ్లోరిడా)లో ఉన్న రామ కార్తికేయ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం పుట్టాలమ్మ క్షేత్రానికి వచ్చి శ్రీ పుట్టలమ్మ పరశురామేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆనంతరం ఆయన క్షేత్రంలో జరిగిన అభివృద్ధిని చూసి శ్రీనాథ్ రెడ్డితో కలిసి ఈవో సాయి జయచంద్ర రెడ్డి కి 50వేల రూపాయలను అన్నదానం నిమిత్తం అందజేశారు. అనంతరం ఈవో రామ కార్తికేయ రెడ్డి ని శాలువా, పూలమాలతో సత్కరించారు.



# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థుల గోడు ప్రభుత్వానికి పట్టదా..?



కర్నూలు, జులై 18విభారె న్యూస్ : కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ.శ్రీరాములు గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు సోమన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించి,అనంతరం డిఆర్ఓ నాగేశ్వరరావు కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నానుద్దేశించి అయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వసతి గృహ విద్యార్థులకు అనేక హామీలను ఇచ్చారని,అధికారంలోకి వచ్చాక విద్యార్థులను నిలువున ముంచారని విమర్శించారు.జిల్లా వ్యాప్తంగా అనేక వసతి గృహాలు

**వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం.**

**ఏఐఎస్ఎఫ్ నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట,వాగ్వాదం.**

శిథిలావస్థకు చేరుకున్నాయని,విద్యార్థులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటున్నారని అన్నారు. నాడు, నేడు పథకం కింద సంక్షేమ వసతి గృహాలను మరమ్మతులు లేదా నూతన భవనాలు నిర్మిస్తామని అనేక ప్రగల్భాలు పలికి,పాత భవనాల్లోనే నడుపుతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం తరహా వసతి గృహాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని,అధికారంలోకి రాగానే దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. హాస్టల్ లలో వార్డెన్, కుక్, కమాటి, వాచ్ మెన్,ట్యూటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు.వసతి గృహాల్లో త్రాగునీరు,మరుగుదొడ్లు లాంటి మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు చాలా దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెండింగులో ఉన్నాయని అన్నారు.కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హాస్టల్ విద్యార్థులకు నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు 3,000 రూపాయలను ఇవ్వాలని,విద్యార్థులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని,



నాడు,నేడు పథకం కింద హాస్టల్స్ ను చేర్చి,శిథిలావస్థకు చేరుకున్న భవనాలకు మరమ్మతులు లేదా నూతన భవనాలు నిర్మించి అభివృద్ధి చేయాలని,వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి హాస్టల్ లో ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని,వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్,కమాటి, వాచ్ మెన్,ట్యూటర్ పోస్టులను భర్తీ చేయాలని, అమ్మాయిల రక్షణ కోసం హాస్టల్స్ ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్,థామస్, అల్తాఫ్, జిల్లా సహాయ కార్యదర్శులు విజేంద్ర, షాభీర్ భాషా,రంగస్వామి, జిల్లా నాయకులు మునిస్వామి,వెంకటేష్,అశోక్, శ్రీ రంగ,నజీర్,శ్రీకాంత్,శివ,అనిల్ వసతి గృహల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ హక్కుల సాధనలో విద్యార్థుల పాత్ర కీలకం.

**ఆర్వీపీఎస్,రాష్ట్ర అధ్యక్షులు:-రవికుమార్.**





కర్నూలు, జులై 18విభారె న్యూస్ :కర్నూలు: నగరంలోని ప్రైవేటు కళాశాలలో నేడు రాయలసీమ విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో విద్యాలయాల్లో మన రాయలసీమ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ విద్యా సంస్థల అధినేతలు రసూల్,నజీర్ లు విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాయలసీమ హక్కుల సాధన విషయంలో విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని విద్యార్థుల వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అలాగే తరతరాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న రాయలసీమను కాపాడుకోవాలంటే విద్యార్థులు ఉద్యమించక తప్పదని శ్రీబాగ్ ఒప్పందం అమలు చేసుకోవడం కోసం రాయలసీమలో రాజధాని సాధించుకోవడం కోసం,గుండ్రేవుల,సిద్దేశ్వరం,వేదవతి ఆర్డీఎస్ ప్రాజెక్టులు,కడప ఉక్కు, తిరుపతి చిత్తూరు ఐటి హబ్ పరిశ్రమలు,గుంతకల్ రైల్వేజోన్ రాయలసీమలో ఏర్పాటు చేసుకోవడం కోసం విద్యార్థులు యువత ఉద్యమించక తప్పదని రాయలసీమ హక్కులసాధన కోసమే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 28న ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎర్రకోట మల్లప్ప,కిషోర్ యాదవ్,వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ అవినీతి అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపించాలి

**ఏఐవైఎఫ్ డిమాండ్**




కర్నూలు, జులై 18విభారె న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ రంగారెడ్డి అవినీతి అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచిలి డిమాండ్ చేశారుమంగళవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచి నగర అధ్యక్ష కార్యదర్శులు బాపయ్య బిసన్నలు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు కారుమంచి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారిగా రంగారెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండే అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు అందుకు ఒక ఉదాహరణ జిల్లా వ్యాప్తంగా 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే 78 మంది యోగా టీచర్లను యోగ గురించి ఏమాత్రం తెలియని వారిని కనీసం అవగాహన లేని వారిని ఇలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే గుట్టు చప్పుడు కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారి యోగ టీచర్లను నియమించారని వారు మండిపడ్డారు ఒక్కో అభ్యర్థి నుండి లక్షల్లో ముడుపులు తీసుకొని ఎలాంటి అర్హత లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టడం డీఈవో అవినీతికి పరాటష్టా అన్నారు కావున ఈ నియామకాల పైన జిల్లా కలెక్టర్ గారు స్పందించి యోగ టీచర్ల నియమింపబడిన వారిని తొలగించి కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి నిజమైన అర్హత కలిగిన వారికి ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు తావు లేకుండా నిజంగా అర్హత కలిగిన అభ్యర్థులకి యోగ పోస్టులకు ఎంపిక చేయాలని వారి డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తా ఉంటే విద్యాశాఖ అధికారులు మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లుతూ గుట్టుచప్పుడు కాకుండా ఎలాంటి నోటిఫికేషన్లు లేకుండా పోస్టులు అమ్ముకుంటూ లక్షలు గడుస్తున్నారన్నారు డీఈవో ఇలా ఉద్యోగాల నోటిఫికేషన్ లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజుల పైన, అనుమతులు లేని వాటిపైన ప్రజా సంఘాలు డీఈఓ కంప్లైంట్ చేస్తే ఆ కంప్లైంట్ లో ఆధారంగా చేసుకొని ఆ స్కూల్ యాజమాన్యంతో డబ్బులు దండుకుంటున్నారు అని ఆరోపణలు కూడా ఉన్నాయని కావున ఇలాంటి అవినీతి డీఈవో అక్రమాల పైన సిబిఐతో విచారణ జరిపించి అతనిపై తగు చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు డీఈవో అవినీతి అక్రమాల పైన జిల్లా కలెక్టర్ దృష్టికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని డీఈఓపై చర్యలు తీసుకునే అంతవరకే ఏఐవైఎఫ్ గా ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# జగనన్న సురక్ష పేదల పాలిట వరం



ఎమ్మిగనూరు టౌన్ జూలై 18 విభారె న్యూస్:-జగనన్న సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని వైసిపి సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక 17,18,19,20వ వార్డుల సచివాలయాలలో లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద వాళ్లకు పథకాలు చేరాలని అభిలాషతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారని,అందులో భాగంగానే తాము ప్రతి వార్డు సచివాలయాలలో కార్యక్రమం ద్వారా పేదలకు మేలు చేస్తున్నామన్నారు.సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించేందుకు సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని కోరారు.

# మహిళా ఉద్యమ నేత టీసీ.లక్ష్మమ్మ జీవితం మహిళలందరికీ ఆదర్శం - ఐద్వా







కర్నూలు, జులై 18విభారె న్యూస్ :కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 37 వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ లో కర్నూలు జిల్లా మహిళా ఉద్యమ నేత కామ్రేడ్ టీసీ .లక్ష్మమ్మ 8 వ వర్ధంతి సభ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ .శ్యామలమ్మ అధ్యక్షతన జరిగింది ఈ వర్ధంతి సభకు హాజరైన ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్ .అలివేలమ్మ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం హార్నిశలు పనిచేసిన మహిళా ఉద్యమ నాయకురాలు టి సి .లక్ష్మమ్మ జీవితం మహిళలందరికీ ఆదర్శమని అన్నారు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వరకట్నపు వేధింపులు, మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అనేక పోరాటాలు చేశారని అన్నారు మహిళల సమస్యలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడారని అన్నారు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మహిళల సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు కేఎస్ .పద్మ. అనసూయ, సరస్వతి, షబానా,షేకున్, రేవతి, నాగమణి ,తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**